

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 5 ఫిబ్రవరి 2026 పేజీలు 8




ఆంధ్ర నుండి తెలంగాణకు...

# అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా



- సామాన్య ప్రజలకు ఇసుక కావాలంటే అష్టకష్టాలే..
- అక్రమదారులకు కొమ్ముకాస్తున్న ఆ అధికారులు ఎవరు..?
- కూతవేటు దూరంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోని పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు
- ఆ మహానుభావులు ఎవరో కొంచెం చెప్పండి అయ్యా..!
- తెలంగాణలో ఇసుకకు మంచి డిమాండ్ ఉండడంతో అడ్డగోలుగా అక్రమ రవాణా
- కూలీలతో లోడింగ్ చేస్తున్న క్వారీలు మూసివేసి జేసీబీలతో లోడింగ్ చేస్తున్న వైనం

2 లో

విద్యుత్ లేని పి.బి.టి.జి గృహాల కోసం...

## రూ.8.37 కోట్లు మంజూరు.. రూ.0.36 కోట్లు విడుదల



కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి యెస్సో నాయక్ వెల్లడి

సౌర లైట్లు గిరిజన గృహాల విద్యుదీకరణపై ప్రశ్నించిన ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ లేని పర్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (పి.బి.టి.జి) గృహాల కోసం రూ.8.37 కోట్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు రూ.0.36 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఈ పథకం కింద మొత్తం రూ.44.1 కోట్లు మంజూరు కాగా, రూ.23.8 కోట్లు విడుదల చేసినట్లు ప్రకటించారు. లోక్ సభలో బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఆంధ్రప్రదేశ్‌లో సౌర లైట్లు గిరిజన గృహాల విద్యుదీకరణ, వాటి నిధుల మంజూరు అంశంపై మిగతా 2లో...



యువతతో బొండా ఉమ..

## క్రీడలతో భవిష్యత్తు

యువతతో కలిసి క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

వివరాలు 2లో...

## రూ.58.5 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం





**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవం, పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాల శాఖతో పాటు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంపీ కృష్ణబాబు, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజ కవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. జీఎన్ఆర్ఇజీఎస్ నిధులు రూ.23 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను, రూ.7 లక్షల వ్యయంతో 2

(మొదటిపేజీ తరువాయి)

## విద్యుత్ లేని పి.వి.టి.జి గృహాల కోసం రూ.8.37 కోట్లు మంజూరు, రూ.0.36 కోట్లు విడుదల

నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం 2014లో ప్రారంభించిన దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన, 2017 అక్టోబర్‌లో ప్రారంభించిన ప్రధాన్ మంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన (సౌభాగ్య), 2021లో ప్రారంభించిన పునరుద్ధరిత పంపిణీ రంగ పథకం ద్వారా రాష్ట్రాలకు విద్యుత్ అందించడంలో సహకరిస్తోందన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన, సౌభాగ్య పథకాల కింద, విద్యుత్ కావాలనుకున్న అన్ని గృహాలకు 31 మార్చి 2019 నాటికి విద్యుదీకరణ పూర్తయ్యిందని,. సౌభాగ్య పథకం కింద మొత్తం 2.86 కోట్ల గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు.. ఈ రెండు పథకాలు 31.03.2022 నాటికి ముగిసినట్లు పేర్కొన్నారు. ఇక ఆర్.డి.ఎస్.ఎస్. పథకం కింద మిగిలిపోయిన 13.65 లక్షల గృహాలకు రూ. 6,521 కోట్ల విలువైన ఆన్-గ్రిడ్ విద్యుదీకరణ పనులకు అనుమతి ఇవ్వబడిందన్నారు.. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ లేని గృహాలకు కేంద్ర ప్రభుత్వ మద్దతు వుందంటూ ఏపీలో విద్యుత్ లేని గృహాలకు విద్యుత్ సౌకర్యాలు కల్పించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల వివరాలను వెల్లడించారు. ఆర్.డి.ఎస్.ఎస్. పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిపోయిన 15,475 గృహాలకు విద్యుదీకరణ మంజూరు చేయగా, వాటిలో 15,319 గృహాలకు ఇప్పటికే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు జిల్లాల్లో ఈ విద్యుదీకరణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సౌర వీధి దీపాల ఏర్పాటులో భాగంగా అజేయ్ పేజ్ -2 పథకం కింద విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో మొత్తం 5,500 సౌర లైట్లు పూర్తిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు ఆఫ్ -గ్రిడ్ సోలార్ పేజ్ -3 కింద నెల్లూరు, విశాఖపట్నం, వైఎస్సార్ కడప, అనంతపురం జిల్లాల్లో ఇప్పటివరకు 1,968 సౌర లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం కలిపి రాష్ట్రానికి 12,000 సౌర వీధి దీపాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా సున్నితమైన గిరిజన వర్గాల గృహాల కోసం పి.ఎమ్-జన్మన్ పథకం కింద సౌర ఆఫ్-గ్రిడ్ విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పర్వతీపురం మన్యం జిల్లాల్లో 1,675 గృహాలకు సౌర వ్యవస్థలు మంజూరు కాగా, ఇప్పటివరకు 967 గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు.

### రూ.58.5 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం

నిర్మించిన సిమెంటు రోడ్డును వారు ప్రారంభించారు. అలాగే జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ నిధులు కలిపి మొత్తం రూ.21 లక్షలతో నిర్మించిన మూడు నూతన తరగతి గదులు, సాయి దీపా రాక్ డ్రిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను కూడా ప్రారంభించారు. మొత్తం రూ.58.5 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు పాఠశాల రూపురేఖలను మార్చాయని తెలిపారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంపీ కృష్ణబాబు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని అసోసియేషన్) కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు పూర్వ విద్యార్థులు 30 నుంచి 40 శాతం వరకు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 330 నుంచి 350 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అందులో 97 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన విద్యాసంస్థల వల్ల అనేక మంది ఉన్నత శిఖరాలకు ఎదిగారని అన్నారు. ఇదే పాఠశాలలో చదువుకుని ఐఏఎస్ అధికారిగా ఎదిగి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎంపీ కృష్ణబాబు ఈ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. గతంలో సీతారామయ్య సెయింట్ జాన్స్ స్కూల్ ఏర్పాటుకు భూమిని దానం చేయడం వల్ల అనేక మంది ఎన్ఆర్ఐలుగా విదేశాల్లో స్థిరపడిన ఉదాహరణను గుర్తు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కృష్ణబాబు సేవలను ఆదర్శంగా తీసుకుని ఎన్ఆర్ఐలు కూడా ముందుకు రావాలని కోరారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, ఆర్డీఓ బాల సుబ్రమణ్యం, అలుమ్ని అసోసియేషన్ సెక్రటరీ జాస్తి శరత్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గా ప్రసాద్, విద్యార్థులు, అలుమ్నిసభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆంధ్ర నుండి తెలంగాణకు అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా







**వత్సవాయి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ఇసుక తెలంగాణ అక్రమ రవాణాకు వత్సవాయి మండలం అడ్డగా మారింది. వత్సవాయి మండలంలో సహజ సంపదగా మారిన ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి కొంతమంది కేటుగాళ్లు గండి కొడుతున్నారు అనే విమర్శలు మండలంలో బాగా వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది వీళ్ళ అక్రమ వ్యాపారం. పోలంపల్లి ఇందుకుపల్లి, కన్నెవీడు, లింగాల ఆళ్లూరుపాడు గ్రామాల మీదుగా మున్నేరు ప్రవహిస్తూ ఉండడంతో ఇసుక పుష్కలంగా సమృద్ధిగా ఉంటుంది. సహజ సంపదను అదునుగా భావిస్తున్న ఇసుక బకాసురులు వత్సవాయి మండలంలో అక్రమ ఇసుక రవాణాను సరఫరా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 5:00 గంటల వరకు తెలంగాణ రాష్ట్రానికి అడ్డు అదుపు లేకుండా ఇసుక ట్రాక్టర్ వెళ్తున్నా సరే పట్టించుకునే అధికారులే కరువయ్యారు. మండలంలోని పెంట్యాల వారి గూడెం డబ్బాలపల్లి వత్సవాయి గ్రామానికి చెందిన నాయకులు సిండికేట గా మారి డబ్బాకుపల్లి వత్సవాయి గ్రామాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకొని అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగిస్తున్న ఆ మహానుభావులు ఎవరు అనేదే ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ లో ఆంధ్ర ఇసుకకు మంచి డిమాండ్ ఉండడంతో పగలు వైట్ కాలర్ బ్యాచి రాత్రి పూట కేటుగాళ్ల అవతారం ఎత్తి ఒక్కొక్క ట్రాక్టర్కు 6,500 రూపాయలు తెలంగాణకు ప్రాంతానికి చేరవేసినందుకు వసూళ్లు చేస్తున్నారని వినికిడి. అదే ఆంధ్ర ప్రాంతానికి అయితే ప్రభుత్వానికి ఎటువంటి చలానా కట్టకుండా మున్నేరు ప్రాంతంలో జేసీబీ లతో లోడ్ చేసుకొని చుట్టుపక్కల గ్రామాలకు 2500 ఒక్కొక్క ట్రాక్టర్ గాను వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు వాపోతున్నారు. సామాన్య ప్రజానీకం ఒక ట్రాక్టర్ ఇసుకను తోలించుకోవడానికి అష్ట కష్టాలు పడుతూ అధికారుల వద్దకు వెళ్లి సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతి పత్రాలను తెచ్చుకుంటేనే ఉచిత ఇసుకకు అర్హులని చెబుతున్న అధికారులు. కళ్ళ ముందు విచ్చలవిడిగా అక్రమ ఇసుకను దోచుకుంటూ దోచుకున్న డబ్బులను జేబులో దాచుకుంటూ ఉంటే. అధికారులు కేసులు నమోదు చేయడం కాదు కదా కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తును వదిలి మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని అర్ధరాత్రి సమయంలో తెలంగాణకు ఇసుకను తరలిస్తున్న వారిపై దృష్టి సారించాలని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# యువతతో బొండా ఉమ.. క్రీడలతో భవిష్యత్తు

### యువతతో కలిసి క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

### ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఘనంగా బొండా ప్రీమియర్ లీగ్



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్:** సెంట్రల్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ మాచవరం, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో గత 14 రోజులుగా ఘనంగా కొనసాగుతున్న "బొండా ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు సందర్శించారు. తన జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం యువతతో కలిసి క్రీడలను ప్రోత్సహించాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో ఎమ్మెల్యే స్వయంగా యువతతో కలిసి క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ:-ప్రతి సంవత్సరం దసరా, సంక్రాంతి వంటి పండుగల సందర్భంగా యువతను ఉత్సాహపరిచే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, అదే విధంగా జనవరి 30వ తేదీన తన జన్మదినాన్ని పురస్కరించుకుని 26వ డివిజన్‌లో బీసీ నాయకులైన శ్రీకాంత్ యాదవ్, సత్య యాదవ్, ప్రకాశ్ యాదవ్‌లతో పాటు డివిజన్ పార్టీ అధ్యక్షుడు పాండు, కార్పొరేటర్ వల్లభనేని సతీష్ రాజేశ్వరి సహకారంతో పెద్ద ఎత్తున "బొండా ప్రీమియర్ లీగ్" ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ టోర్నమెంట్‌ను ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తూ, ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో జరుగుతున్న పోటీలకు ఏకంగా 43 టీములు పాల్గొన్నాయని తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి ప్రతిరోజూ మ్యాచ్‌లు, గేమ్స్ ఎంతో ఉత్సాహభరితమైన, పండుగ వాతావరణంలో కొనసాగుతున్నాయని, క్రీడాకారులంతా ఆనందంగా పోటీల్లో పాల్గొంటున్నారని అన్నారు.. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన విధానమని, స్థానిక స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకూ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని బొండా ఉమా తెలిపారు. ఇటీ వల ఆంధ్ర క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్ (చిన్ని) బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశాఖపట్నంలో జాతీయ స్థాయి, టీ20 మ్యాచ్‌లు నిర్వహించ గలిగామని, గత 20 నెలల్లో దాదాపు 10 కీలక మ్యాచ్ లు విజయవంతంగా నిర్వ హించామని పేర్కొన్నారు.. రాబోయే రోజుల్లో అమరావతిలో మరిన్ని మ్యాచ్‌లు నిర్వహించడంతో పాటు, ములపాడులో క్రికెట్ స్టేడియం, మంగళగిరిలో ఆధునిక క్రికెట్ సదుపాయాలు సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. యువత, మహిళలు, రైతులుఅందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగుతోందని స్పష్టం చేశారు.. ముఖ్యంగా స్పోర్ట్స్‌ను ప్రేమించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో ఒక ప్రత్యేక స్పోర్ట్స్ సిటీ నిర్మించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు కూడా ఇక్కడ నిర్వహించాలన్నదే లక్ష్యమని బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈరోజు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించిన ఫైనల్స్‌ను రేపు శనివారం నిర్వహించనున్నట్లు తెలియజేసారు.



# థైరాయిడ్ ఆరోగ్యం.. పటిష్ఠ జీవక్రియ వైపు మీ మొదటి అడుగు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** మీ మెడ ముందు భాగంలో ఉన్న ఈ చిన్న సీతాకోకచిలుక ఆకారపు గ్రంథి మీరు అనుకున్నదానికంటే ఎక్కువే చేస్తుంది. ఇది మీ జీవక్రియను నియంత్రించడంలో సహాయప డుతుంది. మీ బరువు, శక్తి స్థాయిలు, మీ హృదయ స్పందన రేటును కూడా ప్రభావితం చేస్తుంది. అయిన ప్పటికీ, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి పరిస్థితులలో దాని పాత్ర తరచుగా గుర్తించబడదు. మీ థైరాయి డ్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అనేది మె రుగైన మొత్తం ఆరోగ్యం వైపు మొదటి అడుగు కావచ్చు. మెటబాలిక్ సిండ్రోమ్ ఉన్న 4 మందిలో ఒకరు హైపోథైరాయి డిజంతో బాధపడ వచ్చు. ప్రపంచ థైరాయిడ్ అవగాహన మాసంలో, ఈ సంబంధాన్ని లోతుగా పరిశీలించి అర్థం చేసుకుందాం. మీ జీవక్రియ విధులను సజావుగా నిర్వహించడానికి థైరాయిడ్‌ను ఎలా బాగా నిర్వహించవచ్చో చూద్దాం.

**మెటబాలిక్ సిండ్రోమ్ అంటే ఏమిటి?**

ప్రపంచవ్యాప్తంగా నలుగురిలో ఒకరు మెటబాలిక్ సిండ్రోమ్ బారిన పడుతున్నారు. మెటబాలిక్ సిండ్రోమ్ అనేది తరచుగా వివిధ ఆరోగ్య సమస్యల సమూహం – అధిక రక్తపోటు (హై బ్లడ్ ప్రెషర్), హై బ్లడ్ షుగర్, హై బెల్లీ ఫ్యా ట్ వంటివి. అవన్నీ కలిస్తే, గుండె జబ్బులు, స్ట్రోక్, టైప్ 2 డయాబెటిస్ వంటి తీవ్రమైన పరిస్థితులకు మీ ఆరోగ్య రిస్కును పెంచుతాయి. ఒక వ్యక్తికి హై బ్లడ్ షుగర్, తక్కువ "మంచి" హెచ్ డివిఎల్ కొలెస్ట్రాల్, అధిక ట్రైగ్లిజరైడ్లు, పెద్ద నడుము పరిమాణం, హై బీపీ వంటి మూడు లేదా అంతకంటే ఎక్కువ ప్రమాద కారకాలు ఉన్నప్పుడు మెటబా లిక్ సిండ్రోమ్ నిర్ధారణ అవుతుంది. ఈ కారకాలు చివరికి గుండె జబ్బులు, డయాబెటిస్, స్ట్రోక్, ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. హైపోథైరాయిడిజం, మెటబాలిక్ సిండ్రోమ్ తరచుగా ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్, కొలెస్ట్రా ల్, బరువు, రక్తపోటును మీ శరీరం నిర్వహించే తీరును ప్రభావితం చేస్తాయి. థైరాయిడ్ సమస్యలు సర్వ సాధా రణంగా ఉన్న భారతదేశంలో ఈ సంబంధం మరింత ముఖ్యమైనది – 10 మందిలో ఒకరు హైపోథైరాయి డిజంతో జీవిస్తున్నారు. నేటి వేగవంతమైన జీవనశైలి – పోషకాహార లోపం, వ్యాయామం లేకపోవడం, దీర్ఘకాలిక ఒత్తిడి, క్రమరహిత నిద్ర, పర్యావరణ కారకాలు హైపోథైరాయిడిజం, మెటబాలిక్ సిండ్రోమ్ రెండింటినీ ప్రేరేపించే హాని కరమైన కలయికను సృష్టిస్తాయి.

**హైపోథైరాయిడిజమ్‌ను నిశితంగా పరిశీలించడం**

డా. వి.బి. కశ్యప జన్నాభట్ల, కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్, ఇరవత సూపర్ స్పెషాలిటీ క్లినిక్, గుంటూరు, ప్రకారం, "హైపోథైరాయిడిజం లేదా థైరాయిడ్ తక్కువగా ఉండటం అనేది మీ శరీరం సజావుగా పని చేయడానికి తగినంత హార్మోన్లు ఉత్పత్తి కానప్పుడు సంభవిస్తుంది. ఈ మందగమనం జీవక్రియను ప్రభావితం చేస్తుంది – బరువు, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. థైరాయిడ్ తక్కువ పనితీరు ఎల్డిఎల్ కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది, ఇన్సులిన్ నిరోధకతను ప్రేరేపిస్తుంది, డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది." అబాట్ ఇండియా మెడికల్ అఫైర్స్ హెడ్ డాక్టర్ కిన్నెర వుత్రేవు మాట్లాడుతూ, "హైపోథైరాయిడిజం తరచుగా దాని ప్రారంభ దశలో గుర్తించబడదు. దాని లక్షణాలు జీవక్రియ సిండ్రోమ్‌తో అతివ్యాప్తి చెందుతాయి కాబట్టి, మెట బాలిక్ సిండ్రోమ్ లేదా సంబంధిత ప్రమాద కారకాలు ఉన్న ఎవరికైనా క్రమం తప్పకుండా థైరాయిడ్ స్క్రీనింగ్ చేయడం మంచిది. మీరు ఈ వర్గంలోకి వస్తే, మీ వైద్యుడితో క్రమం తప్పకుండా తనిఖీలు చేయడం తప్పనిసరి" అని అన్నారు. మీ థైరాయిడ్‌ను అదుపులో ఉంచుకోవడానికి కొన్ని మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

**మీ ఆహారం: మెరుగైన ఆరోగ్యం వైపు మొదటి అడుగు.**

థైరాయిడ్ ఆరోగ్యానికి సరైన పోషకాల సమతుల్యత కీలకం. చాలా తక్కువ లేదా ఎక్కువ పోషకాలు దాని పని తీరును దెబ్బతీస్తాయి. సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టండి. అల్ట్రా–ప్రాసెస్డ్ ఆహారాలు, సంతృప్త కొవ్వులు, సోయా అధికంగా ఉండే ఉత్పత్తులు, జోడించిన చక్కెరలను తగ్గించడం ద్వారా ప్రారంభించండి.

**తప్పనిసరిగా కోర్సు తీసుకోండి..**

మీ వైద్యుడు సూచించిన విధంగా మీ థైరాయిడ్ మందుల షెడ్యూల్‌కు కట్టుబడి ఉండటం వలన మీ చికిత్స ట్రాక్‌లో ఉంటుంది. మీ హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. మీ వైద్యుడిని సంప్రదించకుండానే మీ మందుల మోతాదును ఆపడం లేదా మార్చడం మానుకోండి.

**బాగా చెమట పట్టేలా వ్యాయామం**

జీవక్రియను చురుగ్గా ఉంచడానికి మీ దినచర్యలో చురుకైన నడక, సైక్లింగ్ లేదా ఈత కొట్టడం వంటి తేలికపాటి వ్యాయామాలను జోడించండి. క్రమం తప్పకుండా శారీరక శ్రమ జీవక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. బరువు పెరగడంతో సహా హైపోథైరాయిడిజం లక్షణాలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

**ప్రశాంతంగా ఉండండి, ఆరోగ్యంగా ఉండండి**

ఒత్తిడి మీ మానసిక స్థితి కంటే ఎక్కువగా ప్రభావితం చేస్తుంది – ఇది మీ థైరాయిడ్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి కార్టిసాల్ స్థాయిలను పెంచినప్పుడు, అది సాధారణ థైరాయిడ్ పనితీరుకు ఆటంకం కలిగిస్తుం ది. విశ్రాంతి, స్వీయ సంరక్షణ ద్వారా ఒత్తిడిని నిర్వహించడం హార్మోన్ల సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడుతుంది, మెరుగైన థైరాయిడ్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. మెటబాలిక్ సిండ్రోమ్, హైపోథైరాయిడిజం తరచుగా కలిసి సంభవిస్తాయి. ప్రతి ఒక్కటి మరొక దాని ప్రభావాన్ని తీవ్రతరం చేస్తాయి. ఎక్కువ అవగాహన, సాధారణ స్క్రీనింగ్, సమగ్ర సంరక్షణ అనేవి థైరాయిడ్‌ను బాగా నిర్వ హించడానికి మిమ్మల్ని సిద్ధం చేయడంలో సహాయపడతాయి.

## సిప్లా 'ఇన్ హేల్ ది చేంజ్' పేరుతో ఇనిషియేటివ్ లాంచ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** సిప్లా 'ఇన్ హేల్' పేరుతో ఒక ఇనీషియేటివ్ ని లాంచ్ చేసింది, ఇది ఒక జాతీయ స్థాయి అవగాహన ఇనీషియేటివ్, ఇందులో బాలీవుడ్ యాక్ట్రెస్ రవీనా టండన్ పాల్గొన్నారు, ఇన్సులిన్ థెరపీతో పాటు అసోసియేట్ అయ్యే ఎమోషనల్ ప్రవర్తనా అడ్డంకులను పరిష్కరించడము దీని ఉద్దేశ్యము. మధుమేహము భారత దేశములోని ప్రజల ఆరోగ్యపు ఛాలెం జ్లలో అత్యంత వత్తిడి కలిగించే సమస్య గా మారింది, ఇది దీర్ఘ–కాల రుగ్మతలు జీవితాలు కోల్పోవడానికి దోహదము చేస్తోంది. 10 కోట్ల మంది భారతీయులు ఈ రోగముతో బాధపడుతున్నారు. మన దేశమును 'ప్రపంచపు మధుమేహపు రాజధాని' అని పిలుస్తున్నారు, ఆందోళనకరమైన విషయము ఏమిటంటే, కేవలము 27.5 శాతం మంది ప్రజలకు మాత్రమే వారి పరిస్థితి పట్ల అవగాహన వుంది 7%మంది ప్రజల రక్తపు చక్కెర స్థాయిలు కంట్రో లులో వున్నాయి. ఈ సంఖ్యలు క్లీనికల్ ఛాలెంజులను హైలైట్ చేయడమే కాక, ఈ రోగుల దైనందిన పోరాటాలను ప్రతిబింబిస్తాయి, ఈ రోగులు భయము, స్టిగ్మా లేదా వారి పరిస్థితి పట్ల అవగాహన లేక, లభ్యతలో వున్న ఆప్షన్లు తెలియక చికిత్సను ఆలస్యము చేసుకుంటున్నారు లేదా వదిలి వేస్తున్నారు.

## పేదల సహాయకారి కోకా చలపతి రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పుర ప్రముఖులు ప్రముఖ ఎలక్ట్రికల్ షాప్ యజమాని కోకా చలపతి మరణం పేదవారికి తీరనిలోటు అని కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అన్నారు. బుధవారం బండి రామకృష్ణ, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రముఖ యూట్యూబర్ భీమవరం చెందిన జయ, మచిలీపట్నం మెడికల్ అండ్ అసోసియేషన్ కార్యదర్శి మాదిరెడ్డి అంజి బాబుతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. మచిలీపట్నం కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన సంతాప సభలో నివాళి కార్యక్రమం జరిగింది. కోకా చలపతిరావు మచిలీప ట్నం మున్సిపాలిటీలో పనిచేసే అనేకమంది పేద కార్మికులకు ఆర్థికంగా సహాయం చేసి వారి గుండెలలో స్థానం సంపాదించారని రామకృష్ణ అన్నారు. కోకా చలపతి మరణం మచిలీపట్నానికి పేదవారికి తీరని లోటు అని లంకిశెట్టి బాలాజీ అన్నారు. నివాళులర్పించిన వారిలో పేర్ని కిట్టు గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమల శెట్టి నరసింహారావు, న్యాయవాది ఆడపా మురళి పలు రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలకు శంకుస్థాపన



మొవ్వ మేజర్ న్యూస్: మండలంలోనివివిధ గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలకు బుధవారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల.కుమార్ రాజాభూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాల నిర్వహించారు. మండల పరిధిలోని కోసూరులో 55లక్షల వ్యయంతో నిర్మించే భవనానికి, మండల కేంద్రమైన మొవ్వ లో 36 లక్షలతో నిర్మించే భవనానికి, అయ్యంకి లో 36 లక్షలతో నిర్మించే భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ యల్.రామలింగేశ్వరరావు, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తతాడిశెట్టి నరేష్, కృష్ణా జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్,ఏఎంసీ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య (మొవ్వ), జన్ను శోభన్ బాబు (పామర్రు), పీ.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్. రాజేశ్వరి, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి వీరంకి తులసీదాస్, పంచాయతీరాజ్ డి.ఇ. ఇ శ్రీనివాసరావు, ఏ.ఇ బి.రామారావులతోపాటుఆ యా గ్రామాల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చలో బీసీల ఆత్మగౌరవ సభని జయప్రదం చేయండి

**మైలవరం నియోజకవర్గ బీసీ నాయకులు**



**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలి టీలో బుధవారం ఉదయం 10 గంటలకు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బ్యాంకు సెంటర్‌లో గల ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరిగే "చలో బీసీల ఆత్మగౌరవ సభ" లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిసి సోదర, సోదరిమణులు పాల్గొనాలని మైలవరం నియోజకవర్గ బిసి నాయకులు కోరారు, బిసిలు అంతా ఏకమై వేలాది గా హలో బిసి చలో కొండపల్లి అంటూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా కొండపల్లి లో "చలో బీసీల ఆత్మగౌరవ సభ" పోస్టర్ ను రిలీజ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ ధరణికోట విజయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పజ్జూరు రవి కుమార్ (వెంకయ్య), రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, మైలవరం నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు, కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మైలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జొనిబొయిన గోపాలస్వామి, వేముల బాబు, జి.కొం డూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేము లకొండ వెంకటేశ్వరరావు, జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యూరు చంద్రశేఖర్, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్, కొండపల్లి మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పతల గోపా లరావు, మైలవరం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఉప్పు రాజగోపాల్, కొండపల్లి మున్సిపాలిటీ నాయ కులు బాడిశ నాగరాజు, పద్మశాలి సంఘం నాయ కులు అందే చిట్టిబాబు, శాలివాహన సంఘం ప్రధా న కార్యదర్శి బాడిశ కోటేశ్వరరావు, బిసి ముదిరాజ్ సంఘం నాయకులు బుస్సు కోటేశ్వరరావు, భయ్య రాము, తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యూరులో కుక్కకాటుతో మహిళ మృతి



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రొయ్యూరులో కుక్కకాటుకు ఓ మహిళ బలైంది. నిరుపేద కుటుంబానికి చెందిన పరిశే అరవింద(35) గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. అరవిందను కొద్ది రోజుల క్రితం గ్రామంలో చిన్నకుక్క కరిచింది. అయితే ఆమె చిన్న కుక్క పిల్లే కదా, అందులో పెంపుడు కుక్క అవడంవల్ల కొంచెం అశ్రద్ధ చేసింది. సరైన చికిత్స తీసుకోకుండా టీటీ ఇంజెక్షన్తో సరిపెట్టినట్టు గ్రామస్థులు చెబుతున్నారు. వారం క్రితం అరవింద తీవ్ర అనారోగ్యానికి గురవటంతో గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని కుటుంబసభ్యులు తెలిపారు. ఆమెకు ఇద్దరు పిల్లలు. భర్త ఏసుబాబు కంటి చూపు సమస్యతో బాధపడుతుండగా అరవింద మాత్రమే కుటుంబానికి ఆధారంగా ఉంది. ఆమె మరణంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జిల్లాలో వ్యవసాయం, ఆక్వా కల్చర్, పరిశ్రమలు, ఓడరేవు జిల్లా అభివృద్ధికి గ్రోత్ ఇంజన్లుగా దోహదం







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో వ్యవసాయం, ఆక్వా కల్చర్, పరిశ్రమలు, ఓడరేవు ప్రధానంగా జిల్లా అభివృద్ధికి గ్రోత్ ఇంజన్లుగా దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డీ జే బాలాజీ సింగపూర్ బృందానికి వివరించారు. బుధవారం ఉదయం సింగపూర్ వ్యాపార, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చొంగ్ పూ షీన్ నేతృత్వంలో సింగపూర్ బృందం సభ్యులు డిప్యూటీ సీఈవో తే లియాన్ చెన్, చువా టైక్ హిం, నిషా షర్దా జిల్లాను అమరావతి ఆర్థిక కారిడార్ లో చేర్చి ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఉన్న అవకాశాలు,, వనరుల పరిశీలనకు బాపట్ల నుండి బయలుదేరి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మర్యాదపూర్వకంగా వారికి పూల మొక్కలు అందజేసి, శాలువలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని మీకోసం సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో భౌగోళిక స్థితిగతులను, ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఉన్న వనరులను సింగపూర్ బృందానికి విపులంగా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ బృందానికి వివరిస్తూ జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత సముద్రతీర ప్రాంతం అన్నారు. బ్రిటిష్ కాలం నుండి ఈ ప్రాంతంలో మంచి వనరులు ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంతం ఉండటంతో పన్నులు ఎక్కువగా వసూలు అయ్యేవన్నారు. ఇక్కడ ప్రధాన ఇంజిన్ గ్రోత్ వ్యవసాయమేనన్నారు. ఈ ప్రాంతంలో సంవత్సరానికి వరి, మినుము రెండు పంటలు సాగు చేస్తారన్నారు. అప్లాండ్ ప్రాంతాలైన మల్లవల్లి,వీరపునేనిగూడెంలలో పారిశ్రామిక వాడలు నెలకొల్పడం జరిగిందన్నారు. 377 పరిశ్రమలకు స్థలాలు కేటాయించామన్నారు. అలాగే మేధా ఐటి టవర్స్, టిసియల్ కంపెనీ వంటివి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. జిల్లాలో వ్యవసాయం ద్వారా 50 శాతం ఆదాయం లభిస్తోందన్నారు. అందులో 80 నుంచి 90 శాతం ఆక్వాకల్చర్ మీదనే వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులు ఎల్ ఆకారంలో మట్టి కట్టలు ఎల్ బండ్ ఏర్పాటు చేసి కూరగాయలు తోటలను పెంచుతూ ఆదాయం లోటు లేకుండా చూసుకుంటున్నారన్నారు. ఇటీవల కాలంలో చాలామంది రైతులు ఈ ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారిస్తున్నారన్నారు. తొలకరి వర్షాలు పడకమునుపే 32 రకాల విత్తనపు బంతులు (సీడ్ బాల్స్ )తో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పేరుతో వివిధ రకాల మొక్కలను ప్రయోగాత్మకంగా పెంచడం జరుగుతుందన్నారు తద్వారా భూమి పోషక విలువలతో సారవంతం అవుతుందన్నారు.

ఇది భవిష్యత్తులో పెద్ద గేమ్ చేంజర్ గా నిలుస్తుందన్నారు. తద్వారా ఆర్థిక అభివృద్ధి, నాణ్యత గల పంటలు ఉత్పత్తి, మంచి ధర లభిస్తుందన్నారు. జిల్లాలోని ఆక్వా కల్చర్ లో ష్రిమ్ప్ రొయ్యల ఉత్పత్తి ప్రధానంగా జరుగుతోందని, దేశంలోనే జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పలు విదేశాలకు ఎగుమతులు చేస్తున్న చేయడం జరుగుతుందన్నారు ప్రపంచ మార్కెటులో పెద్ద ఎత్తున పోటీ ఉందన్నారు. ఆక్వా కల్చర్ లో డేటా సేకరణ, ట్రెసబిలిటీ ఇదివరకు సమస్యగా ఉండేదని నేడు ఆక్వా ఎక్స్చేంజ్ అనే స్టార్ట్ అప్ కంపెనీతో అనుసంధానం చేసుకొని జిల్లాలో నందివాడ మండలంలోని 6 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా విజయవంతంగా నడుస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగు చేయడం వలన విద్యుత్ బిల్లు ఆదా అవడంతో పాటు కూలి ఖర్చులు తగ్గాయన్నారు. చెరువులో రొయ్యలకు సమానంగా ఆహారం పంపిణీ అవుతుందన్నారు. ఆక్వా కల్చర్ సాగు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటుతోపాటు బీమా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. చెరువుకు జియో ట్యాగింగ్ చేసి విశిష్ట నంబరు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో మండలమంతా విస్తరిస్తామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి బందరు గ్రీన్ ఫీల్డ్ ఓడరేవు అతి సమీపంలో ఉందన్నారు. ఈ ఓడరేవు ఈ ఏడాది డిసెంబర్ నాటికి నాలుగు బెర్తులతో తొలి దశ పూర్తవుతుందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు కూడా దగ్గర ఉన్న ఓడరేవు ఇదేనన్నారు. హైదరాబాదు నుండి 6 వరసల జాతీయ రహదారి నిర్మించడం జరుగుతుందన్నారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నం నిలుస్తుందన్నారు. త్వరలో షిప్ బిల్డింగ్ కూడా ఓడరేవులో చేపట్టడం జరుగుతుందన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో రానున్నాయన్నారు. అలాగే జిల్లాలో పెడన కలంకారి వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందని, ఘంటసాల లోని గౌతమ బుద్ధుని స్థూపాలు, చిహ్నాలు, మ్యూజియం ఉన్నాయని తద్వారా విస్తృతంగా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు. మచిలీపట్నం ఒక గ్రాము బంగారం అనుకరణ ఆభరణాలకు ప్రసిద్ధి చెందిందని, సంవత్సరానికి 120 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందన్నారు. కూచిపూడి శాస్త్రీయ నృత్యం దేశంలోనే పేరుగాంచిందన్నారు. కూచిపూడి నృత్యానికి సంబంధించి అవసరమైన దుస్తులను, వస్తువులను స్థానికంగానే తయారు చేయించడం జరుగుతుందన్నారు. తద్వారా సాంస్కృతిక వారసత్వ సంపదలను కాపాడుకుంటున్నామన్నారు.

అలాగే మచిలీపట్నం శ్రీ పాండురంగ స్వామి దేవాలయం, మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయము, ఆంధ్రమహావిష్ణువు నడయాడిన శ్రీకాకుళము, మంగినపూడి, హంసలదీవి బీచ్లు పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఆక్వా ఎక్స్చేంజ్ స్టార్ట్ అప్ కంపెనీ ప్రతినిధి కిరణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ 69 వేల ఎకరాల్లో రైతులు తాము అందించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నారన్నారు. పెడన కలంకారి కళాకారుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తన పూర్వీకుల నుండి తాను కళను నేర్చుకున్నానని 200 కోట్ల రూపాయల వ్యాపారం చేసేందుకు డిమాండ్ ఉందని సింగపూర్ బృందం సభ్యులకు నిశదీకరించగా బృందం సభ్యులు అతనిని అభినందించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, రాష్ట్ర ప్రణాళిక శాఖ సంచాలకులు రాంబాబు, సింగపూర్ బృందం జిల్లా సమన్వయ అధికారి డ్వామా పీడీ శివప్రసాద్, మచిలీపట్నం ఇంచార్జ్ ఆర్డిఓ పోతురాజు, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సోమ శేఖర్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ రాణి, డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, డిపిఓ అరుణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం వెంకటరావు చేనేత జౌళి శాఖ ఏడి సాయి ప్రసాద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## యల్.బి.ఆర్.సి.ఇ అధ్యాపకుల, విద్యార్థుల ప్రతిభ

**మైలవరం, మేజర్ న్యూస్ :** ఐ.ఐ.టి లు, ఐ.ఐ.యస్.సి కలసి యన్.పి.టి.ఇ.య జీవీఎల్ (ఎన్పీటీ ఈఎల్) సంస్ధ ను ప్రారంభించినట్టు ప్రిన్సిపాల్ కే అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ద్వారా వారు ఆన్ లైన్ లో అనేక కోర్సులను ప్రవేశపెట్టారన్నారు. ఆన్ లైన్ ద్వారా పరీక్ష లు నిర్వహిస్తూ ఉత్తీర్ణులకు ధ్రువ పత్రములు అందిస్తున్నామని ఈ ధ్రువ పత్రములకు ఉద్యోగ సమయంలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. దీని ద్వారా నాలెడ్జ్, నైపుణ్యంను పెంపొందించుకోవచ్చని యన్.పి.టి.ఇ.యల్ సంస్ధ తో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వారు అవగాహన ఒప్పందం ను కుదుర్చుకొని, పరస్పరం మద్దతు చేసుకొనుచు వనరులను ఉపయోగించుకొని ఒకరి ద్వారా మరొకరు ఆయా కోర్సులలో నైపుణ్యంను సాధిస్తున్నట్లు తెలిపారు యన్.పి.టి.ఇ.యల్ వారు 2025 అక్టోబర్ 25,26,27 వ తేదిలలో పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ పరిక్షలలో అధ్యాపకుల, విద్యార్ధుల ప్రతిభా పాటవాలకు గాను ఎల్బీ ఆర్ సి ఎన్ పి టి ఈ ఎల్ లోకల్ చాప్టర్ కు యాక్టివ్ లోకల్ చాప్టర్ కు కు(ఆల్ ఇండియాలో 100 - 200 బ్యాండ్ లో) ఏ గ్రేడ్ యన్.పి.టి.ఇ.యల్ వారు ఇచ్చినట్లు పేర్కొన్నారు. వివిధ విభాగముల అధ్యాపకులు, విద్యార్థులు 1737 మంది ఉత్తీర్ణులై అందులో 13 మందికి టాపర్ లు గా, 12 మందికి (ఎలైట్ + గోల్డ్), 171 మందికి (ఎలైట్ + సిల్వర్ ), 832 మందికి (ఎలైట్), 722 మందికి ధ్రువ పత్రములు పొందారన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి డీన్స్, ఎల్ బి ఆర్ సి ఎన్ పి టి ఈ ఎల్ లోకల్ చాప్టర్ స్పోక్ శ్రీ.జె.వి.పవన్ చంద్, ఈ.ఈ.ఈ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అభినందించారు.

# ఏపిపిఎస్సీ గ్రూప్-లో ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధిపత్యం



**విజయవాడ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** సివిల్ సర్వీసులు, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా నిలిచిన ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్, తాజాగా ప్రకటించిన ఏపిపిఎస్సీ గ్రూప్-1 (2023) ఫలితాల్లో తమ విద్యార్థులు సాధించిన విశేష విజయాన్ని పురస్కరించుకుని ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గ్రూప్-1లో ఎంపికైన అధికారులు, సంస్థ యాజమాన్యం, సీనియర్ ఫ్యాకల్టీ హాజరై సంస్థ 43 ఏళ్ల విజయ ప్రయాణంలో మరో మైలురాయిని సాక్ష్యంగా నిలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్‌గా ఎంపికైన భారతాల ఉదయ్ శంకర్, తన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పూర్తిగా గ్రూప్-1 ప్రిపరేషన్‌కే రెండు సంవత్సరాల పాటు అంకితమయ్యానని తెలిపారు. "సివిల్స్ కోసం చేసిన సుదీర్ఘ ప్రిపరేషన్, మూడుసార్లు మెయిన్స్ రాసిన అనుభవం గ్రూప్-1కు ఎంతో ఉపయోగపడింది. ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో అందించిన ఎగ్జామ్ ఓరియెంటెడ్ కోచింగ్ నా విజయానికి ప్రధాన కారణం," అని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లా దత్తలూరు గ్రామానికి చెందిన ఉదయ్ శంకర్ విజయం, సివిల్స్ పునాదితో గ్రూప్-1లో రాణిస్తున్న అభ్యర్థుల పెరుగుతున్న ధోరణిని ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ సంఘమిత్ర, సంస్థ అకడమిక్ విధానాన్ని వివరిస్తూ, "మేము కేవలం సిలబస్ బోధనకే పరిమితం కావడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రమాణాలకు అనుగుణంగా టెస్ట్ సిరీస్, రివిజన్ ప్రోగ్రామ్స్, సీనియర్ ఫ్యాకల్టీ పర్యవేక్షణలో వాల్యూయేషన్, ప్రిలిమ్స్ నుంచి ఇంటర్వ్యూ వరకు నిరంతర మార్గనిర్దేశం అందిస్తున్నాం. మా అంతర్గత పరీక్షల్లో మెరుగ్గా ప్రదర్శించిన విద్యార్థులే చివరకు విజేతలుగా నిలవడం ఇక్కడ ఎప్పటికీ కనిపించే అంశం," అని తెలిపారు. తాజా గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థుల్లో దాదాపు 50 శాతం మంది ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ విద్యార్థులే కావడం సంస్థ అకడమిక్ స్థిరత్వానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. విజేతల అనుభవాలను పంచుకున్న డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన భగం నిఖిలశ్రీ, "మెయిన్స్ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి సంస్థలోని క్లాసులు ఎంతో ఉపయోగపడ్డాయి. ఇంటర్వ్యూ దశలో సంఘమిత్ర అందించిన మార్గనిర్దేశం నాకు చాలా సహాయపడింది," అని చెప్పారు. డీఎస్పీగా ఎంపికైన అడపాల ఓంకార్ వెంకట నాగేశ్వర రావు, "ఇన్స్టిట్యూట్‌లో నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలే సర్వీస్ కమిషన్ ఇంటర్వ్యూలోనూ రావడం ఆశ్చర్యంగా, ఆనందంగా అనిపించింది," అని తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్‌గా ఎంపికైన నరహరిశెట్టి భానుప్రకాశ్, "మెయిన్స్ ఆన్సర్ రైటింగ్‌కు ఇచ్చిన ప్రత్యేక శిక్షణ నా విజయానికి బలమైన పునాదిగా నిలిచింది," అని అన్నారు. ఈ సక్సెస్ మీట్‌లో పాల్గొన్న ముఖ్య అధికారులు: డిప్యూటీ కలెక్టర్: భగం నిఖిలశ్రీ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. మధు చరణ్, అడపాల ఓంకార్ వెంకట నాగేశ్వర రావు, వి. జీవన్ బెన్నీ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్: వి. మధుమిత, కె. రాజా రమేశ్ బాబు, భారతాల ఉదయ్ శంకర్, నరహరిశెట్టి భానుప్రకాశ్, జల్లి రమ్య శ్రీ, ముద్దంగల కృష్ణవేణి, ద్రోణరాజు మారుతి సుధ శ్రీ రమణి, ఆర్‌టీఓ: ఎల్.వి. సుబ్బారెడ్డి నందిపాటి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్: ఓ. వెంకట సుజిత్ రెడ్డి, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్: వి. జ్యోతి, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు: కె. సాయి గౌతమ్, కె. అశోక్ కుమార్ రెడ్డి ఎంపీడీఓ: ఎ. స్పందన, ఇతర ఎంపికైన అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆర్.సి. రెడ్డి, "సివిల్స్, గ్రూప్-1, గ్రూప్-2ల్లో మా సంస్థ సాధిస్తున్న నిరంతర విజయాలు దశాబ్దాల క్రమశిక్షణతో కూడిన అకడమిక్ కృషి ఫలితం. మా విద్యార్థులు ప్రజాసేవలో కీలక బాధ్యతలు చేపట్టడం మా జీవితకాల విజయంగా భావిస్తాం," అని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ, "ఈ సంస్థ ఈ స్థాయిలో నిలవడానికి మా నాన్న ఆర్.సి. రెడ్డి జీవితకాల అంకితభావమే కారణం. ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నేను, నా చెల్లెలు దీప్తి నిరంతరం కృషి చేస్తున్నాం," అని చెప్పారు. 43 ఏళ్లుగా నిరంతర విజయాలతో, ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఇప్పటివరకు వెయ్యికి పైగా సివిల్ సర్వీసెస్ ర్యాంకర్లు, ఏపీ, తెలంగాణలో పదివేలల సంఖ్యలో స్టేట్ సర్వీసెస్ ర్యాంకర్లను అందించి, దక్షిణ భారతంలో సివిల్స్ పోటీ పరీక్షల శిక్షణలో తన అగ్రస్థానాన్ని మరోసారి నిరూపించుకుంది.

# ప్రజల మన్ననలు పొందుతున్న ఎస్ఐ సురేష్

## ఎస్సై సురేష్‌ను సన్మానించిన హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్




**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన కొద్దికాలంలోనే వెలుగుల సురేష్ ప్రజల మన్ననలు పొందుతూ మంచి పేరు తెచ్చుకున్నారని, అందుకే ఆయన సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని హనుమాన్ జంక్షన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రపాణి విజయ్ కుమార్ తెలిపారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ఎస్ఐ వెలుగుల సురేష్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెలుగుల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు మాట్లాడుతూ, ఉన్నత విలువలతో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న సురేష్ భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఐ సురేష్‌కు చిరకాలం గుర్తుండిపోయే విధంగా విలువైన జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ట్రెజరర్ గంటా శ్రీనివాసరావు, సీనియర్ ఫోటో గ్రాఫర్స్ అంబళ్ళ వెంకట రంగారావు, మోగంటి వెంకటేశ్వరరావు (కొండ), కళ్ళేపల్లి నారాయణరావు, వేల్పూరి రంగబాబు, తవ్వా సురేష్, కర్ణికోట చిన్న, కోలపల్లి మల్లేశ్వరరావు, నోచర్ల అంజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై తమ ప్రభుత్వంతో మాట్లాడండి



**పెడన, మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించి ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కారమయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ను కోరారు. ఈ మేరకు బుధవారం పెడన టీడీపీ కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను సంఘ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ ఇచ్చిన పిలుపు మేరకు పెడన ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందనానరు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆర్థిక అంశాల గురించి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఉద్యోగుల బకాయిలు, సమస్యల గురించి ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా వైస్ ప్రెసిడెంట్లు కె కోటేశ్వరరావు, ఎస్వివి రామారావు, రమేష్ బాబు, జి రామకృష్ణ, బంటుమిల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు ఎన్ సుశాంత్, జి శివకుమార్ వైస్ ప్రెసిడెంట్లు వి వెంకటేష్, ఏ రవితేజ, సమద్, శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలి

**వత్సవాయి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న 12వ వేతన సవరణ సంఘాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని. 30% తాత్కాలిక భృతి (ఇంటీరియర్ రిలీఫ్) ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని. డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ డి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ పి ఆర్ టి.యు వత్సవాయి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన. సభ్యత్వ నమోదు కార్యక్రమం, పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. డి శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని డి ఏ బకాయిలను తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేసి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జే.రవీంద్ర ఎస్ జాన్ బి పూర్ణయ్య ఈ వెంకట అప్పయ్య జి.విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో పట్టణ అభివృద్ధిపై పూర్తి నిర్లక్ష్యం





**పెడన,మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పూర్తి నిర్లక్ష్యం గురైన పెడన పట్టణ అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత శరవేగంగా అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం కూటమి నాయకులతో కలిసి డంపింగ్ యార్డ్ లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అభివృద్ధి పనులను,ఎన్టీఆర్ పార్క్ లో 15వ ఆర్థిక సంఘ నిధులు సుమారు రూ.11.36 లక్షలతో జరుగుతున్న వాకింగ్ ట్రాక్,సిట్టింగ్ బెంచెస్, వాల్ పెయింటింగ్ తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డంపింగ్ యార్డులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.42.49 లక్షలతో బయో రెమిడేషన్, బయో మైనింగ్ ద్వారా లెగసీ వ్యర్థ భూమి పునరుద్ధరణ పనులను పరిశీలించామన్నారు. పట్టణంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను బయో రెమిడియోషన్ పద్ధతిలో 5900 మెట్రిక్ టన్నులు లెగసీ వ్యర్థాలను శుద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజానీకానికి ఎంతో ఆహ్లాదం కలిగించే ఎన్టీఆర్ పార్క్ వైసీపీ పాలక వర్గం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దీంతో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ వహించి 15వ ఆర్థిక సంఘ నిధులతో సుమారు రూ.11 లక్షలు వెచ్చించి పార్కు అభివృద్ధికి అభివృద్ధి చేయడం ఆనందదాయకమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, హన్ను, కమ్మగంటి వెంకటేశ్వరావు వాహబ్ ఖాన్,కౌన్సిలర్ మట్టా శివ పావని, పూల బాబు, తమ్మా భీమయ్య పరసా జితేంద్ర,గఫార్, ఖాదీర్, వెలికట్ల ప్రసాద్, అనుముల పూర్ణచంద్రరావు, వీణం శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ ఎం.కొండయ్య, డి.ఈ ప్రవీణ్, ఏ.ఈ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరులో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూడేరు గ్రామంలో అంగన్ వాడి-1వ కేంద్రంలో బాల్యవివాహాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సలీమా బేగం పాల్గొని అవగాహన కల్పించారు. బాల్య వివాహం చేయడం వల్ల జరిగే అనర్ధాలను ఆమె వివరించారు. పురుషులకు 21 సంవత్సరాలు, బాలికలకు 18 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేయరాదని సూచించారు. అంతేకాక బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, ఎక్కడైనా అటువంటివి జరిగినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఈ విషయాలపై అవగాహన కలిగి బాల్యవివాహాలు చేయకుండా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్త కె.పద్మ, సహాయకురాలు కె.వెంకటేశ్వరమ్మలతోపాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రాక్టికల్ పరీక్షలు



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 1వతేది నుంచి ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూపు రెండవ సంవత్సరం విద్యార్థులకు కొనసాగిన ప్రాక్టికల్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ పరీక్షలకు కళాశాలలోని ఎంపీసీ, బై.పి.సి. గ్రూపులకు చెందిన 63 మంది విద్యార్థులు, ఘంటసాల మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ నుంచి నలుగురు విద్యార్థినులు కలసి 67 మంది ప్రాక్టికల్ పరీక్షలకుహాజరైనట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ డి.సుధాకరరావు పేర్కొన్నారు. కాగా ఈనెల 23వతేది నుంచి రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంవత్సరాంత (పబ్లిక్)లో పరీక్షలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

## సోలార్ సిస్టమ్ ప్రారంభం



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదముత్తేవి గ్రామంలో గల శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కోన్నత విద్యాలయం69వ వార్షికోత్సవం, శ్రీ రాజ్యలక్ష్మి విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా పూర్వపు విద్యార్థులు బహుకరించిన సోలార్ సిస్టం ను బుధవారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల. కుమార్ రాజా ప్రారంభించారు. 1985-86 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు మన్నే. నాగమహేశ్వరరావు, కాకర్ల రవీంద్ర, కాకర్ల ధర్మేంద్ర, తూములూరిశ్రీనివాస్ రెండు లక్షల రూపాయలతో నిర్మించిన సోలార్ సిస్టం ప్రారంభోత్సవ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ ముత్తేవి శ్రీ వాసుదేవ కృష్ణ చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. మాధవి, పూర్వపు ప్రధానోపాధ్యాయులు కోసూరు.ఆదినారాయణరావు, తుర్లపాటి ఆనంద్ సాగర్, గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ఎల్.రామలింగేశ్వర రావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకం, విద్యాలయ పతాకం, క్రీడ పథకావిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.

## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబా




**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** విసన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామంలో ఎంపీపీ పిఎల్‌టి పాఠశాలలో బడిబాట కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి చెప్పి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విసన్నపేట ఎంపీడీవో చిన్న రాట్నాలు పాల్గొన్నారు.

## నేడు బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో ఈ నెల 5న మైలవరం నియోజక వర్గం కొండపల్లిలోని బ్యాంక్ సెంటర్లో గల ఆంధ్ర హై స్కూల్లో బీసీల గౌరవ సభ జరుగును. బిసి, మైనార్టీలోని బిసి సోదర సోదరీ మణులు అందరూ విరివిగా పాల్గొని ఈ బీసీల గౌరవ సభను జయప్రదం చేయగలరని ప్రార్థి స్తున్నాను. ఈ సభ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సౌజన్యంతో జరుపబడుతుంది. దీనికి అధ్యక్షత చెన్నుబోయిన చిట్టిబాబు వహిస్తారు. ఉయ్యూరు వెంకట నరసింహారావు పాల్గొంటారు. మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పటాపంచల నరసింహారావు ఒక ప్రకటనలో కోరారు.

## జంపాల ఇందిరా దేవి దశదిన కర్మలో సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఈస్ట్ ఇబ్రహీం పట్నం తెలుగుదేశం పార్టీ నాయకురాలు జంపాల కృష్ణమూర్తి భార్య ఇంద్ర దేవి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య బుధవారం వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కోయ నెహ్రూ కౌన్సిలర్ చనుమోలు నారాయణ, కుటుంబ సభ్యులు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఉచిత శారీస్ స్క్రీన్ ప్రింటింగ్ డిజైనింగ్ శిక్షణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలో రెండు రోజులపాటు వాసవీ మహిళా మండి ఆధ్వర్యంలో ఉచిత శారీస్ స్క్రీన్ ప్రింటింగ్ డిజైనింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాజమండ్రి, పాలకొల్లు నుంచి వచ్చిన బివిఎస్. జ్యోతి, మాధవిలు మహిళలకు శిక్షణ ఇచ్చారు. చల్లపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన 50 మంది శిక్షణ పొందారు. బుధవారం శిక్షణ ముగిం పు సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా మహిళా మండలి అధ్యక్షురాలు కొల్లిపర నళిని వరలక్ష్మి మాట్లాడుతూ, మహిళల స్వయం ఉపాధి అవకాశాలను పెంపొం దించేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కార్యక్రమం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో మహిళా మండలి ప్రధాన కార్యదర్శి సిహెచ్. లక్ష్మిసుజాత, జె.హారిక, జె.రేవతి తదితరులు పాల్గొన్నారు.

## యార్లగడ్డలో మహిళలకు శిక్షణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో యార్లగడ్డ గ్రామంలో పూలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మహిళలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. బుధవారం రెండవ రోజు కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త జి.కృష్ణవేణి మహిళలకు శిక్షణ ఇచ్చారు. వివిధ రకాల పువ్వుల గురించి, పూలను ఎండబెట్టే వివిధ రకాల ప్రక్రియలను వివరించి ఎండబెట్టిన పూలతో తయారుచేసే వివిధ రకాల ఉత్పత్తుల గురించి వివరించారు. పువ్వులతో తయారుచేసిన నూనెలు, దూప్లిక్స్, రోజ్వాటర్ తయారీ విధానాన్ని వివరించి మహిళలతో తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ మహిళలు పాల్గొన్నారు.

## రాంబాబు మరణం గ్రామానికి తీరని లోటు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని శ్రీకాకుళంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పామర్తి రాంబాబు సంస్కరణ సభ బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి చిన్ననాటి స్నేహితులు(క్లాస్మేట్స్) అందరూ వచ్చి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. క్లాస్మెంట్స్ అందరూ రాంబాబుతో కలిసి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని నెమరు వేసుకున్నారు.

# ఎత్తుకు ఎదగాలంటే పునాదులు బలంగా ఉండాలి





**మొవ్వ మేజర్ న్యూస్:** ఎత్తుకు ఎదగాలంటే పునాదులు బలంగా ఉండాలని మండల విద్యాశాఖాధికారి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కాజ గ్రామానికి చెందిన కొదాటి.సూర్య తేజ ఇటీవల ఏపీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో డీఎస్పీ పోస్ట్ సాధించడంతో యల్.కె.జి నుంచి పదవ తరగతి వరకు చదివిన గుడ్ షెఫర్డ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి.మైసయ్య,సంస్థ అధ్యక్షులు పి.హెప్సిబా లు సూర్య తేజను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కృషి పట్టుదల క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. తొలుత సూర్య తేజ ఇంటినుంచి బారి ర్యాలీతో స్కూల్ దగ్గరకు తీసుకు వచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సూర్య తేజ చిన్నప్పటి నుంచి శ్రద్ధ గలిగిన వ్యకి అని, చిన్నప్పటి నుంచి చాలా కష్టపడి చదివేవాడన్నారు. మా పాఠశాలలో చదివిన వ్యకి ఒక ఆణిముత్యంగా మారడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అలాగే సూర్యతేజ మాట్లాడుతూ, నన్ను మా నాన్న ఎంత నమ్మారో, అంతగా మా గురువు ప్రిన్సిపాల్ మైసయ్య నమ్మి నన్ను ఎంతో ప్రోత్సాహించారన్నారు. సూర్యతేజ తండ్రి కొదా టి.నాగభూషణం మాట్లాడుతూ, టౌన్లో చదివే పిల్లలే కాదు కుగ్రామాలలో చదివే పిల్లలు కూడా ఐఎయస్, ఐపియస్ వంటి ఉన్నతస్థానంలో ఉండాలని గ్రామంలోని గుడ్ షెఫర్డ్ స్కూల్ లో చేర్పించాం, మా కోరికకు తగినట్టుగా ప్రిన్సిపాల్ పి.మైసయ్య ఈ రోజున నా కుమారుడిని మంచి ఉన్నతమైన స్థానంలో ఉండడానికి పునాదులు వేశారన్నారు.ఈ కార్యక్రమం లో గుడ్ షెఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబరు 31 నాటికి తొలిదశ నాలుగు బెర్తుల ఓడరేవు నిర్మాణం పూర్తి

**మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాసు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ నాటికి తొలిదశ నాలుగు బెర్తుల ఓడరేవు నిర్మాణం పూర్తవుతుందని మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాసు సింగపూర్ బృందం సభ్యులకు వివరించారు. బుధవారం సింగపూర్ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చొంగ్ పూ షీన్ నేతృత్వంలో జిల్లాలో ఒకరోజు పర్యటనకు వచ్చిన సింగపూర్ బృందం కలెక్టరేట్లో సమావేశం అనంతరం బందరు ఓడరేవును సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఓడరేవు నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటి దశ ప్రాజెక్ట్ లేఅవుట్ వద్ద మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాసు నిర్మాణం పనుల గురించి సింగపూర్ బృందానికి వివరాలు తెలియజేశారు. ఓడరేవు 2000 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, 13 వందల మంది కూలీలు పనిచేస్తున్నారని తొలిదశ నాలుగు బెర్తుల ఓడరేవు నిర్మాణం ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ నాటికి పూర్తవుతుందని వివరించారు. ఈ పర్యటనలో సింగపూర్ బృందం సభ్యులు డిప్యూటీ సీఈవో తే లియన్ చెన్, సుస్థిర వ్యూహాత్మక ప్రాజెక్టు సీనియర్ మేనేజర్ నిషా షర్మా, ఆర్థిక కన్సల్టెంట్ చువా టెక్ హిం, మరి టైం బోర్డు మారి టైం బోర్డు పుల్లారావు ప్రణాళిక శాఖ రాష్ట్ర ప్రణాళిక శాఖ డైరెక్టర్ రాంబాబు సమన్వయ అధికారి డ్రామా పీడీ శివప్రసాద్ తదితర అధికారులు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**101 కొబ్బరికాయలు కొట్టి శివాలయంలో ప్రత్యేక పూజలు**



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి బలోపేతం చేయడానికి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ కృషి చేస్తుందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక రాజరాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయంలో (శివాలయం) చిట్టిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నూటొక్క కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు ఈనెల 6న నందమూరి తారకరామారావు స్వగ్రామమైన నిమ్మకూరులో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేయనుండగా కృష్ణాజిల్లా కమిటీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తికి చిట్టిబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసిన గురుమూర్తికి అధ్యక్ష పదవి దక్కటం పార్టీ నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రమాణస్వీకార కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని చిట్టిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యదర్శి అవనిగడ్డ ప్రకాశం ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, యలవర్తి చిన్న డీసీ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మండలి వెంకటేశ్వరరావు, యాసం లంకమ్మ, బడే సుబ్బారావు, మొగల్ మురాద్ బేగ్, నారేపాలెం శ్రీ రామకృష్ణ, పిరాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అధినేత దిశా నిర్దేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ పని చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పదవి-బాధ్యత నినాదంతో అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన దిశా నిర్దేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా జనసేన పార్టీ ద్వారా పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన కోటాలోకి వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలన్నీ గెలిచేందుకు అనుగుణంగా కృషి చేయాలని సూచించారు. త్వరలో జరిగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దామన్నారు. అధినేత ఆదేశాల ప్రకారం జరిగే పార్టీ సంస్థాగత ఎన్నికలు, కమిటీల నియామక ప్రక్రియను ప్రతి గ్రామంలో జనసైనికుల భాగస్వామ్యంతో సమర్థవంతంగా నిర్వహించేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, చెన్నగిరి సత్యనారాయణ, పార్టీ మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, జిల్లా కార్యదర్శి గాజుల శంకరరావు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్ పర్సన్ తోట కనకదుర్గ, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, చోడగం విమల్ కృష్ణ, గంగయ్య, పూషడపు రత్నగోపాల్, చల్లపల్లి, కోడూరు టౌన్ అధ్యక్షులు వీరబాబు, కోట రాంబాబు, లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, మాజీ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు, దేవస్థానముల డైరెక్టర్లు, ఆసుపత్రి డైరెక్టర్లు, మండల పార్టీల కమిటీల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని పనుల్లో కీలక భాగస్వాములు కావాలి

**మౌలిక వసతుల పనులకు మైన్స్ శాఖ కృషి అవసరం**

**క్వారీ లీజుల దరఖాస్తులపై సమన్వయ శాఖలు దృష్టిపెట్టండి**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :** నవ్య రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. మౌలిక వసతులకు సంబంధించిన పనుల వేగవంతానికి మైన్స్ శాఖతో పాటు రెవెన్యూ, అటవీ, పర్యావరణం వంటి సమన్వయ శాఖల కృషి కూడా కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ప్రత్యేక కమిటీ సమావేశం జరిగింది. మైన్స్‌తో పాటు రెవెన్యూ, అటవీ, సీఆర్‌డీఏ, పర్యావరణం తదితర విభాగాల అధికారులు హాజరైన ఈ సమావేశంలో రాజధాని పనులు–జిల్లా సమన్వయ శాఖల భాగస్వామ్యం, ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలు, డిజైన్లతో రాజధాని నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని.. పర్యావరణహితంగా రహదారుల నిర్మాణాలకు విశేష కృషి జరుగుతోందని.. అయితే వీటి పనులకు అవసరమైన గ్రావెల్ వంటి వాటికి కొరత లేకుండా చూడాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతమున్న లీజులను సమీక్షించుకుంటూ కొత్తవాటి క్వారీ లీజుల దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.



ఇందుకు మైన్స్ శాఖ.. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కూడిన బృందాలు జాయింట్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యకలాపాలు చేపట్టాలని సూచించారు. కీలకమైన నిరభ్యంతర పత్రాల (ఎన్‌వోసీ) జారీకి రెవెన్యూ, అటవీ, పీసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి అభివృద్ధి కీలకమైన ప్రాజెక్ట్ కావడంతో, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, చట్టాలు, పర్యావరణ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ అంశాన్ని జిల్లా స్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యాచరణగా పరిగణించి అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్ కుమార్, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, సీఆర్‌డీఏ ఇంజనీరింగ్ అధికారి బి.శ్రీనివాసరావు, పీసీబీ ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ఉగాది, కళారత్న పురస్కారాలకు**

## దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో మార్చి 19న నిర్వహించనున్న శ్రీ "పరాభవ" నామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లోని ప్రముఖులకు 'ఉగాది', 'కళారత్న' పురస్కారాలను ప్రధానం చేయడం జరుగుతుందని రాష్ట్ర సృజనాత్మ కత, సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. మల్లిఖార్జునరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1.సాహిత్యం 2.సంగీతం 3.నృత్యం 4. చిత్రలేఖనం 5.శిల్పం 6.నాటకం 7.జాన పదం 8. మిమిక్రీ 9.అవధానం 10.వైద్యం 11.ఇంద్రజాలం & మూకాభినయం 12.హరికథ & బుర్రకథ 13. జర్నలిజం 14.సామాజిక సేవ, 15. కమిటీ సిఫార్సు చేసిన ఇతర సేవారంగాలు వంటి 15 విభాగాల్లో నిష్ణాతులైన వారు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.. గతంలో కేంద్ర ప్రభుత్వ అవార్డులు లేదా రాష్ట్ర స్థాయి ఉగాది/ కళారత్న పురస్కారాలు పొందిన వారి ధరఖాస్తులు పరిశీలించరన్నారు. ఆసక్తి కల్గిన వారు తమ బయో డేటాను ఫిబ్రవరి 20, 2026 లోపు ముఖ్య కార్యని ర్వహణాధికారి, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, రెండవ అంతస్థు ఘంటశాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, దుర్గాపు రం, విజయవాడ కార్యాలయానికి పంపించ వచ్చు నని లేదా apculture.ugadi2026@gmail.com ఈమెయిల్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో ఆర్. మల్లిఖార్జునరావు తెలియజేశారు.

# బ్లాక్ మార్కెట్‌లోకి సిగరెటు - ధూమపాన ప్రియుల అగచాట్లు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇటీవల సిగరెట్ల సరఫరాలో ఏర్పడిన అంతరాయం కారణంగా బ్లాక్ మార్కెట్ వ్యాపారం పెరుగుతుండటంతో ధూమపాన ప్రియులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దివిసీమ పరిసర ప్రాంతాలలో సాధారణంగా దుకాణాల్లో సులభంగా లభించే ప్రముఖ బ్రాండ్ల సిగరెట్లు బంగారం, వెండి లా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అది బ్లాక్ మార్కెట్లో అయితేనే దొరుకుతున్నాయి. మెయిన్ డీలర్లు హోల్సేల్ వారికి వేయకపోవడం వలనో ఏమో కానీ కొన్నిచోట్ల అందుబాటులో లేకపోవడం, మరికొన్ని చోట్ల అధిక ధరలకు విక్రయించడం జరుగుతోంది. వ్యాపార వర్గాల సమాచారం ప్రకారం, సరఫరా గొలుసులో అంతరాయం, రవాణా సమస్యలు, పన్ను మార్పులు వంటి కారణాలతో కొందరు మధ్యవర్తులు నిల్వలు దాచిపెట్టి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. రూ. 160 ఉండే ప్యాక్‌ను రూ. 200250 వరకు విక్రయిస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. దీంతో చిన్నచిన్న పాన్ దుకాణాలు, కిరాణా షాపులు కూడా స్టాక్ లేక చేతులెత్తేస్తుండగా, కొందరు వినియోగదారులు ఒక్కో సిగరెట్‌ను విడిగా అధిక ధరకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని ధూమపాన ప్రియులు కోరుతున్నారు.

# వన్‌స్టాప్ సెంటర్లతో మహిళల భద్రతకు భరోసా

**బాధిత మహిళలకు గౌరవం, న్యాయం కల్పించేందుకు కృషి**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :** వన్ స్టాప్ సెంటర్లు (ఓఎస్‌సీ).. మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్నాయని.. బాధిత మహిళలకు గౌరవం, న్యాయం కల్పించేందుకు కృషిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. సఖి వన్ స్టాప్ సెంటర్‌కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలపై హింసను అరికట్టడం, బాధిత మహిళలకు తక్షణం, సమగ్ర సహాయం అందించడంలో సఖి – వన్ స్టాప్ సెంటర్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. బాధిత మహిళలకు ఒక్కచోటే అవసరమైన అన్ని సేవలు పొందేలా ఈ కేంద్రాలు చేయూతనిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక వాహనంతో బాధితులకు త్వరితగతిన కౌన్సిలింగ్, వైద్య సేవలు, పోలీసు సహాయం, న్యాయ సహాయం వంటి సేవలను మరింత వేగవంతంగా అందించేందుకు వీలవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతతో పాటు అన్ని విధాలా



అభివృద్ధి చెందేందుకు వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు. మహిళా సాధికారతతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, విజయవాడ అర్బన్ సీడీపీవో జ్యోత్స్న, మిషన్ శక్తి కోఆర్డినేటర్, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సంరక్షణ సదస్సు జయప్రదం చేయాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి సాగునీటి సంరక్షణ సదస్సు జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రామ్ కోరారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద రాష్ట్ర జల వనరుల శాఖ పతాకాన్ని వెంకట్రామ్ ఆవి ష్కరించారు. ఈ నెల ఐదో తేదీ గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు రాష్ట్ర రాజధాని అమరావతిలో హైకోర్టు సమీపంలోని పెరేడ్ గ్రౌండ్స్ మైదా నంలో రాష్ట్ర స్థాయి నీటి సంరక్షణ – భద్రత – భవిష్యత్ సాగునీటి సంఘాల పాత్ర అంశంపై ప్రభుత్వం సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సద స్సుకు నియోజకవర్గంలోని అందరూ నీటి సంఘ అధ్యక్షులు, డీసీ చైర్మన్లు ప్రతి ఒక్కరూ తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, ఇరిగేషన్ ఏఈ దోవారి విజయ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ యల వర్తి చిన్నా, నాయకులు రేపల్లె హేము, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఈ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి విద్య మాత్రమే

**202 మంది సొంత ఖర్చులతో ప్యాడ్లు, పెన్నులు అందించిన ఎస్ఐ చందన**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల మండల కేంద్రమైన ఘంటసాల మండలంలోని ఏడు హైస్కూలలో చదువుతున్న 202 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు ఎస్ఐ వేమన చందన బుధవారం అందించారు. ఆమె మాట్లాడుతూ ఒక దీపం ఒక ఇంటికి వెలుగునిస్తుందని, అదే ఒక చదువుల దీపం ఒక కుటుంబం యొక్క రూపురేఖలు మార్చేస్తుందని, విద్యార్థినీ, విద్యార్థులు నూరు శాతం మార్కులతో పాసై



వారు కోరుకున్న గమ్యాన్ని సాధించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే మండలం మొదటి స్థానం సాధించిన విద్యార్థికి తన జీతంలోని రూ.2 వేలు నగదు అందిస్తానని తెలిపారు. ఆయా హైస్కూల్స్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వీఎంసీ డైరీ ఆవిష్కరించిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ కా ర్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపా లక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధ వారం ఉదయం తమ చాంబర్లో అధికారులతో విజయవాడ నగర పాలక సంస్థ డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ డైరీ మున్సిపల్ కార్పొరేషన్ సేవలన్నింటినీ సమగ్రంగా ప్రజలకు అం దుబాటులోకి తేవడానికి రూపొందించబడిందని, నగరవాసులకు ఉపయో గపడే అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారని తెలిపా రు. వీఎంసీ డైరీ ద్వారా ప్రజలకు మున్సిపల్ సర్వీసుల గురించి పూర్తి సమా చారం అందించారని, శుభ్రత, మౌలిక వసతులు, ఆరోగ్య,, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు ఇది ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, ఎకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ పాల్గొన్నారు.

# ముందస్తు వైద్య పరీక్షలతో క్యాన్సర్ నివారణ

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ముందస్తు వైద్య పరీక్షలతో క్యాన్సర్‌ను అరికట్టగలమని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, మచిలీపట్నం జిజిహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కోనేరు సెంటర్ నుండి బెల్ కంపెనీ వరకు వైద్య కళాశాల విద్యార్థులు, వైద్యాధికారులు, వైద్యులు తదితరులతో కలసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఖైనీ గుట్కా నమలొద్దు.. క్యాన్సర్ బారిన పడొద్దు, ముందస్తు పరీక్ష.. క్యాన్సర్ కు రక్ష, కలిసి పోరాడుదాం.. క్యాన్సర్ ను ఓడిద్దాం అంటూ జిల్లా కలెక్టర్ వారి చేత పలు నినాదాలు చేయిస్తూ ర్యాలీగా సాగారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, నివారించడం, చికిత్స చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పాటిస్తామని తెలిపారు. క్యాన్సర్ దేశంలో అతి వేగంగా వ్యాప్తి చెందుతున్న ప్రమాదకరమైన జబ్బు అని పేర్కొంటూ అసంక్రమిత వ్యాధులు నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ అంటే ఒక వ్యక్తి నుండి మరొకరికి నేరుగా సంక్రమించని గుండె జబ్బులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం వంటి వ్యాధులలో ఇది ప్రథమ స్థానంలో ఉందన్నారు. ముందస్తు పరీక్ష ద్వారా ఈ క్యాన్సర్ ను అరికట్టగలమని చెబుతూ, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడితే గనుక అభివృద్ధి చెందిన అత్యాధునిక వైద్య చికిత్స పద్ధతులతో రోగి జీవితకాలం గణనీయంగా పెంచవచ్చున్నారు. అలాకాకుండా అవగాహన రాహిత్యంతో క్యాన్సర్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరిస్తూ తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి, బెల్ కంపెనీ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఒక ప్రత్యేక మొబైల్ బస్సును ఏర్పాటు చేశామని, ఇది ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామాలలో 31 ప్రాంతాలలో తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఇప్పటి వరకు దాదాపు రెండు వేలకు పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 110 మందిని హయ్యర్ సెంటర్ కు రిఫర్ చేయడం జరిగిందని, వారిలో 28 మందికి క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని, వ్యాధి చివర దశలో ఉన్న వారందరికీ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మచిలీపట్నం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి, ఎంబిబిఎస్ కళాశాల వసతి గృహ వార్డెన్ డాక్టర్ నవీన్ చౌదరి, వైద్య కళాశాల విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బారుతో సమస్యలకు సత్వర పరిష్కారం





**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** 'ప్రజాదర్బారు'తో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బారులో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజాదర్బారు వేదికలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చే సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రతి సమస్యకు మొక్కుబడిగా కాకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం లభించాలని అన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడి కక్కడ బాధ్యతతో పని చేయాల న్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. సమస్య తీవ్రతను బట్టి వెంటనే పరిష్కరించే అవకాశం ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అధికారులను ఆదేశించారు. నిధుల మంజూరుతో ముడిపడిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మరికొన్ని సమస్యలపై సమగ్రంగా విచారించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**పామర్రు మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పామర్రు నియోజకవర్గ పరిధిలో నిర్మించ తలపెట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ లకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. నియోజకవర్గ పరిధిలో బుధవారం ఒక రోజే 10 హెల్త్ క్లినిక్ లకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో మొత్తం 29 హెల్త్ క్లినిక్ లు మంజూరైనట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా తెలిపారు. ఒక్కొక్క హెల్త్ క్లినిక్‌కు 36 లక్షల రూపాయల వంతున కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మండల పరిధిలోని యలకుర్రు గ్రామంలో ఆయన ముందుగా హెల్త్ క్లినిక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమం చేశారు. తొలుత గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం పామర్రులోని మూడు, నాలుగు సచివాలయాల పరిధిలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్ఛార్జి తాడిశెట్టి నరేష్, మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు, పంచాయతీరాజ్ డిఇఇ పి.సురేష్ బాబు, ఎఇఇ బి.రామారావు, పామర్రు గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



## ఆపదలో అండగా సీఎం సహాయ నిధి

### రూ.1.60 లక్షల ఎల్ఓసీ మంజూరు చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామానికి చెందిన కొలవెంటి దాసుకు తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తడంతో ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు ఊపిరితిత్తుల సమస్య ఉన్నట్లు గుర్తించి తక్షణమే శస్త్రచికిత్స అవసరమని సూచించారు. ఈ విషయం బాధితుని కుటుంబ సభ్యులు డీసీ చైర్మన్ & క్లస్టర్9 ఇన్‌చార్జ్ కొమ్మారెడ్డి రాజేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన కొమ్మారెడ్డి రాజేష్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఆయన తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,60,000/- విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా క్లస్టర్9 ఇన్‌చార్జ్ కొమ్మారెడ్డి రాజేష్ మాట్లాడుతూ, "ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా అండగా నిలుస్తోంది" అన్నారు. సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి ఎల్ఓసీ మంజూరు చేసిన యార్లగడ్డ వెంకట్రావు ఆపద్బాంధవుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకులు కొడాలి చిట్టిబాబు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కణిజం సాంబశివరావు, మేడికొండ సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999